సూర్య
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
మంగళవారం 23 జనవరి 2024
పేజీలు 8

# రాష్ట్రంలో పెద్దఎత్తున సంక్షేమ పథకాలు..



## ఆర్ వై పాలెంలో రూ. 8.45కోట్లతో అభివృద్ధి పనులు..

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..

**పొదలకూరు మేజర్ న్యూస్..** రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించమని మంత్రి కాకాని ఆర్ వై పాలెం లో సోమవారం అన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పొదలకూరు మండలం అర్.వై. పాలెం గ్రామ పంచాయతీలో వివిధ అభివృద్ధి పనుల క్రింద 8 కోట్ల 45 లక్షలు నిధులు ఖర్చు చేశామని తెలిపారు. అందులో భాగంగా దాదాపు రెండు కోట్ల 26 లక్షల రూపాయల ఖర్చుతో సిమెంట్ రోడ్లు, కోటి రూపాయలతో సైడ్ కాలువలు, 85 లక్షల 20 వేల రూపాయల ఖర్చుతో సచివాలయం, రైతు భరోసా, హెల్త్ క్లినిక్ భవనాలను నిర్మించామన్నారు.66 లక్షల రూపాయలు తాగునీటికి కేటాయించి పనులు ప్రారంభించామన్నారు. సాగునీటి కోసం 15 లక్షల రూపాయలు, లేఔట్లకు 52 లక్షల రూపాయలు ఖర్చు చేశామన్నారు. అంగన్వాడీ భవనాలు పాఠశాల మరమ్మతులకు నాడు నేడు పనుల క్రింద 18 లక్షల రూపాయలు వెచ్చించామన్నారు. జగనన్న ఇళ్లకు సంబంధించి రెండు కోట్ల 80 లక్షల రూపాయలు కేటాయించామని వివరించారు.సంఘ బంధాలు మహిళలకు సంబంధించిన బకాయిలు ఇప్పటికే 3 విడతలు విడుదల చేయడం జరిగిందని, నాలుగో విడత రేపు ఉరవకొండ నుంచి ఏర్పాటైన సభనుంచి ముఖ్యమంత్రి బటన్ నొక్కి మహిళల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా వై. యస్.ఆర్. చేయూత క్రింద 45 నుంచి 60 సంవత్సరములు లోపు వయసున్న వారికి మూడు విడతల్లో వారి ఖాతాల్లో రు.18,750 లు జమ చేయడం జరిగిందని, ఫిబ్రవరి 8వ తారీఖున నాలుగో విడత జమ చేయడంజరుగుతుందన్నారు. వృద్ధుల పింఛను 3 వేల రూపాయలకు పెంచి అందిస్తున్నట్లు చెప్పారు.ఆర్.వై.పాలెం, అంకుపల్లి కి సంబంధించి అసైన్మెంట్ భూములను 112 ఎకరాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. చుక్కల భూముల సమస్యలను పరిష్కరించామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే 6,600 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపిణీ చేశామని, మంజురైన మిగతా భూములను

మిగతా 2లో

# జిల్లాలో మొత్తం ఓటర్లు 19,08,498 మంది

## .. తుది ఓటర్ల జాబితా ప్రకటించిన జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

**పురుషులు : 9,35,195, మహిళలు -9,73, 089**

**పోలింగ్ కేంద్రాలు 2317**



**నెల్లూరు, (కలెక్టరేట్ ) మేజర్ న్యూస్** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024లో భాగంగా జిల్లాలోని 8 శాసనసభ నియోజకవర్గాల తుది ఫొటో ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ విడుదల చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని కలెక్టరు వారి ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024పై సమావేశం నిర్వహించిన కలెక్టర్,

మిగతా 2లో

# ముందు టికెట్ తెచ్చుకో కురుగొండ్ల...?



## ఎవరి చేతిలో ఎవరు ఓడుతారో అప్పుడు తేల్చుకుందాం

## 10 సంవత్సరాలు అధికారంలో ఉండి వెంకటగిరికి ఏమి చేశావో ప్రజలకి చెప్పు

## వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది నేదురుమల్లి కుటుంబం అని గర్వంగా చెప్పుకుంటా...

### వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

**వెంకటగిరి మేజర్ న్యూస్** ఇటీవల తెలుగుదేశం తలపెట్టిన రా కదలి రా సమర శంఖారావం సభ విజయవంతం అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కురుగొండ్ల మాట్లాడుతూ, రేపు జరగబోయే ఎన్నికల్లో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి ఓటమి రుచి చూపిస్తానన్న వ్యాఖ్యలకు నేదురుమల్లి సమాధానమిస్తూ, 2024 లో జరగబోయే ఎన్నికల్లో ఎవరి చేతిలో ఎవరు ఓడుతారు అనే విషయం పక్కనబెట్టి ముందు కురుగొండ్ల టికెట్ సంగతి చూసుకోవాలని నేదురుమల్లి కౌంటర్ ఇచ్చాడు. అసలు కురుగొండ్లకి టికెట్ వస్తుందో లేదో తేల్చుకున్న తర్వాత గెలుపు ఓటములు గురించి మాట్లాడాలని రాంకుమార్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు విసిరారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి వెంకటగిరికి పలానా పని చేశాను అని చెప్పుకోలేని కురుగొండ్ల రామకృష్ణ ఈ రోజు గెలుపోటములు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని నేదురుమల్లి అన్నారు. అదే నా విషయానికి వస్తే వెంకటగిరిని అభివృద్ధి చేసింది నా తలిదండ్రులు, జానారెడ్డి రెడ్డి, రాజ్యాలక్ష్మమ్మ లని గర్వంగా చెప్పుకుంటానని నేదురుమల్లి తెలిపారు. ఇకమీద ఇలాంటి పస లేని మాటలు మూటగట్టి నీ టికెట్ విషయం చూసుకోవాలని కురుగొండ్ల రామకృష్ణ కి నేదురుమల్లి హితువు పలికారు

# తుది ఫోటో ఓటర్ జాబితా విడుదల చేసిన కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,



**నెల్లూరు,మేజర్‌న్యూస్:**కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని సిటీ నియోజకవర్గం - 117, తుది ఫోటో ఓటరు జాబితా 2024 లిస్ట్ ను కమిషనర్ వికాస్ మర్మత్ సోమవారం విడుదల చేసారు. కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటరు జాబితాను ప్రకటించిన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ విడుదల చేసిన ఓటరు జాబితాలను సంబంధిత అన్ని పోలింగ్ స్టేషన్లతో పాటు నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచామని తెలిపారు. బి.ఎల్ .వో.లు నిర్వహణలో ఇంటింటి విచారణ అనంతరం, అన్ని రకాల ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితాను రూపొందించామని తెలిపారు. వివిధ దరఖాస్తులు ద్వారా అందుకున్న 92500 ఓటర్ల సవరణలను అత్యంత

మిగతా 2లో

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలి - శాసనసభ్యులు డా|| పి.అనీల్‌కుమార్



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు నగరంలోని 43వ డివిజన్ జెండావీధి పిఎన్ఎం హైస్కూల్ వద్ద తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ ఆసిఫ్ పాష, జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిడిపి మైనారిటీ నాయకులు షేక్ మౌలానా అజీజ్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర

మిగతా 2లో

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలి - శాసనసభ్యులు డా॥ పి.అనీల్‌కుమార్

అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జియావుల్ హక్, 43వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ షాజహాన్‌లు వారి మిత్రబృందం దాదాపు 150 మంది నగర శాసనసభ్యులు డా॥ పి.అనీల్‌కుమార్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని బలపరిచేందుకు ముందుకొచ్చి పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. 2014, 2019లో మీ ఆశీస్సులతో ఎమ్మెల్యేను, మంత్రిని అయ్యానని, ఇప్పటివరకు ముస్లింల అండదండలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వుండడంతో తిరిగి 2024లో కూడ మీ ఆశీస్సులను కోరుతున్నానని తెలిపారు. పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామని, 2024 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో షేక్ అస్లాం, రఫీ, రబ్బానీ, షఫీ, షేక్ అహ్మద్, షేక్ అల్తాఫ్, షేక్ సందాని, షేక్ ఇలియాజ్, తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి.ఖలీల్‌అహ్మద్, కార్పొరేటర్ షేక్ కరిముల్లా, మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ సిద్ధిక్, వైఎస్ఆర్‌సిపి నాయకులు అబ్దుల్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొత్తం ఓటర్లు 19,08,498 మంది

ఈనెల 22వ తేదీ నాటికి రూపొందించిన తుది ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ విడుదల చేశారు. ఈ తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 2317 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1908498 మంది ఓటర్లు జాబితాలో నమోదయ్యారు. వీరిలో 935195 మంది పురుషులు, 973089 మంది మహిళలు, ఇతరులు 214 మంది ఉన్నారు. నియోజకవర్గాల వారీగా సాధారణ ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. కందుకూరులో 226646 మంది, కావలిలో 234119, ఆత్మకూరులో 212860, కోవూరులో 261111, నెల్లూరు సిటీ 237622, నెల్లూరు రూరల్ 267671, సర్వేపల్లి 229102, ఉదయగిరి 238555 మంది ఓటర్లు జాబితాలో నమోద్కె వున్నారు. జిల్లాలో 8 నియోజకవర్గాల పరిధిలో 222 ఎన్ఆర్ఐ ఓటర్లు ఉండగా, 590 మంది సర్వీసు ఓటర్లు , 24765 మంది పిడబ్ల్యుడి (దివ్యాంగులు) ఓటర్లు ఉన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 18-19 మధ్య వయస్సు గల వారు 36175మంది, 20-29 మధ్య వయస్సు గల వారు 312440 మంది, 30-39 మధ్య వయస్సు గల వారు 493451 మంది, 40-49 మధ్య వయస్సు గల వారు 429668మంది, 50-59 మధ్య వయస్సు గల వారు 313492 మంది, 60-69 మధ్య వయస్సు గల వారు 196829 మంది, 70-79 మధ్య వయస్సు గల వారు 97004, 80 సంవత్సరాలు వయస్సు పైబడినవారు 28849మంది ఉన్నట్లు జాబితాలో కలెక్టర్ వెల్లడిరచారు.

**పారదర్శకంగా తుది ఓటరు జాబితా : కలెక్టర్**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పూర్తి పారదర్శకంగా తుది ఓటరు జాబితాను రూపొందించామని, రాజకీయపార్టీల ప్రతినిధులు, ప్రజలు సూచనలు, ఫిర్యాదులను పరిగణలోనికి తీసుకుని ఓటరు జాబితాను తయారు చేసినట్లు చెప్పారు. 27.10.2023 నుంచి 09.12.2023 వరకు వచ్చిన అన్ని క్లెయిమ్స్, అబ్జక్షన్లను పరిష్కరించినట్లు కలెక్టరు చెప్పారు. ఫామ్స్-6కు సంబంధించి అన్ని నియోజకవర్గాలకు సంబంధించి 62,696 దరఖాస్తులు రాగా, 53,777 దరఖాస్తులు పరిష్కరించామని, 8,915 దరఖాస్తులు తిరస్కరణకు గురికాగా, 4 సాంకేతిక కారణాలతో పెండింగ్ లో వున్నాయన్నారు. ఫామ్-6ఎకు సంబంధించి 21 దరఖాస్తులు రాగా 9 పరిష్కారం కాగా, 12 తిరస్కరించినట్లు చెప్పారు. ఫామ్-7కు సంబంధించి 63,888 దరఖాస్తులు రాగా 54,698 పరిష్కరించామని, 8,160 తిరస్కరించగా, 580 పెండింగ్ లో వున్నట్లు చెప్పారు. ఫామ్స్-8కు సంబంధించి 73,102 దరఖాస్తులు రాగా, 68,859 పరిష్కారం కాగా, 2,654 తిరస్కరించినట్లు, 1589 పెండింగ్‌లో వున్నట్లు చెప్పారు. 39479 డెడ్ ఓటర్లు తొలగించామని, 12830 డూప్లికేట్ ఓట్లు తొలగించినట్లు కలెక్టర్ చెప్పారు. షిఫ్టెడ్ ఓటర్లు 72329మంది తొలగించినట్లు చెప్పారు. 29 ఫిర్యాదులు వచ్చాయని, దినపత్రికల్లో 16 విమర్శనాత్మక వార్తలు ప్రచురితం కాగా, ఇఆర్‌వోలు వీటిపై పూర్తిస్థాయిలో విచారించి నివేదికను అందజేసినట్లు చెప్పారు. కొందరు వ్యక్తులు ఎక్కువ ఓటరు చేర్పులు, తొలగింపులపై ఎక్కువ అప్లికేషన్లు పెట్టడంపై విచారణ చేపట్టి 8మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి చర్యలకు ఉపక్రమించినట్లు చెప్పారు. కళాశాలల్లో ప్రత్యేక ఓటు నమోదు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా 18, 19 సంవత్సరాల యువతీ యువకులు ఎక్కువగా ఓటు నమోదు చేసుకున్నారని, జిల్లాలో సుమారు 36వేలకు పైగా కొత్త ఓటర్లు నమోదయ్యాయరని చెప్పారు. ఓటరు హెల్ప్‌లైన్ యాప్, ఇసిఐ వెబ్‌సైట్ ద్వారా ప్రతిఒక్కరూ తమ ఎపిక్ కార్డు ఆధారంగా తమ ఓటును చెక్ చేసుకోవచ్చన్నారు. సంక్షిప్త సవరణ 2024 నిరంతర ప్రక్రియ అని, నామినేషన్‌కు వారం ముందువరకు కూడా వచ్చిన ఓటరు అప్లికేషన్లను పరిశీలించి నమోదుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తుది ఓటరు జాబితా ప్రతులను కలెక్టర్ విడుదల చేసి రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. అన్ని ఇఆర్వోల కార్యాలయాలు, తహశీల్దారు కార్యాలయాల్లో జాబితా ప్రచురించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్‌వో లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, రాజకీయపార్టీల ప్రతినిధులు వైకాపా నుంచి వై మురళీధర్‌రెడ్డి, టీడీపీ నుంచి షేక్ రసూల్, ఉచ్చి భువనేశ్వరప్రసాద్, బీజేపీ నుంచి బి. శ్రీనివాసులు, కాంగ్రెస్ నుంచి ఎ. బాలసుధాకర్, బిఎస్పీ నుంచి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**అయోధ్య రామ మందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట ముహూర్త సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని శ్రీ వాసవి ప్రాంగణంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం వారు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణస్వామి శాస్త్రోత్తంగా కళ్యాణ మహోత్సవాన్ని మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తులాబంధు సుబ్రహ్మణ్యం దంపతులు,మెంటా వెంకటరమణయ్య దంపతులు ఉభయకర్తలు గా వ్యవహరించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు రామనామ స్మరణతో ఆలయ ప్రాంగణాన్ని హోరెత్తించారు. అయోధ్య నగరంలో జరుగుతున్న బాల రాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్వామివారికి విశేష అర్చనలు,సహస్రనామ పూజలు జరిగాయి. గ్రామంలో శోభాయాత్రను, నగర సంకీర్తనను భక్తులచే జరిపించారు.హైందవ ధర్మంలో అందరూ ఎంతో ఉన్నతంగా ఆరాధించే శ్రీ రామచంద్రుని ప్రాణ ప్రతిష్టా సుముహూర్త సందర్భంలో ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు జైశ్రీరామ్ కండువాలు పంచిపెట్టారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు.

# మానవత్వం,మంచితనం,స్నేహానికి చిరునామా ఫోటోగ్రాఫర్ సుధీర్ హఠాన్మరణం.

## కోట,వాకాడు,చిట్టమూరు ఫోటోగ్రాఫర్ల నివాళి.

**కోట, మేజర్ న్యూస్**కోట పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ వై సుధీర్(35) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు.వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్ గా జీవనం కొనసాగిస్తున్న సుదీర్ కు చాతి భాగంలో నొప్పి రావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా మృతి చెందారు. అందరితో కలుపుగోలుగా, ఆరోగ్యంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటూ హఠాన్మరణం పొందడంపై పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కోట, వాకాడు, చిట్టమూరు మండలాల ఫోటోగ్రాఫర్లు పలువురు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ మంచితనం,మానవత్వం, స్నేహానికి చిరునామాగా పేరొందిన సుధీర్ మరణం ఈ ప్రాంత ఫోటోగ్రాఫర్లకు తీరని లోటన్నారు.మూడు మండలాల ఫోటోగ్రాఫర్లు ఎస్ కె మాభాషా,ఇంతియాజ్,ఇస్మాయిల్,రాజేష్,మనస్వామి రెడ్డి,తీపలపూడి మస్తాన్, పలువురు సుధీర్ మృతికి సంతాపం,కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను సన్మానించిన ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి. సంజీవయ్య విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తామనిటిఎంఆర్ గ్రూప్ అధినేత తమ్మి రెడ్డి మోహన్ రెడ్డి. బ్రదర్స్



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** సన్మానించిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను సోమవారం సూళ్లూరుపేట వైసీపీ కార్యాలయంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలో జరిగిన వైసీపీ సామాజిక సాధికార యాత్ర విజయవంతం కావడం తోపాటు వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ విజయ్ సాయి రెడ్డి సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను ప్రకటించిన నేపథ్యంలో ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్యకు జనార్దన్ రెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సూళ్లూరుపేట వైసిపి అభ్యర్థి కిలివేటి సంజీవయ్య విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలియజేశారు. ఆయన వెంట టిఎంఆర్ గ్రూప్స్ అధినేత తంబిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు విజయలు రెడ్డి, తంబిరెడ్డి సురేష్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి ఉన్నారు.

## రాష్టంలో పెద్దఎత్తున సంక్షేమ పథకాలు..

లబ్దిదారులకు అందచేస్తామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది భూ సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో వారి కృషిఅభినందనీయ మన్నారు. రైతులకు సచివాలయం ముంగిట వున్న ఆర్.బి.కే. ల ద్వారా ఎరువులు , విత్తనాలు సమృద్ధిగా సరఫరాచేయగలుగుతున్నామన్నారు. రైతులు నిర్ణయించిన మద్దతు ధర కన్నా 20 శాతం అధికంగా వ్యాపారస్థులు కొనుగోలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు తహాసిల్దార్ వీర వసంతకుమార్, మండల స్థాయి,అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తుది ఫోటో ఓటర్ జాబితా విడుదల చేసిన కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,

పారదర్శకంగా పూర్తి చేసామని తెలిపారు. నగర వ్యాప్తంగా చేపట్టిన ఓటరు అవగాహనా సదస్సులతో 58000 నూతన ఓటర్ల దరఖాస్తులు అందుకున్నామని, ముగ్గురు ఏ.ఈ.ఆర్.ఓ ల పర్యవేక్షణలో పూర్తి స్థాయిలో విచారణ జరిపి, అర్హులుగా గుర్తించిన వారందరికీ ఓటు హక్కు కల్పించామని తెలిపారు. కుటుంబ సభ్యులైన ఓటర్లందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలోకి వచ్చేలా జాబితా రూపకల్పనలో జాగ్రత్తలు తీసుకున్నామని కమిషనర్ తెలిపారు.ప్రతీ మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి ఓటరు జాబితా రూపకల్పన ప్రగతిని వివరిస్తూ వచ్చామని, అభ్యంతరాలను స్వీకరించి, ఎప్పటికప్పుడు జాబితాలో సవరణలు చేశామని కమిషనర్ వెల్లడించారు.ప్రకటించిన నూతన జాబితాను ఓటర్లందరూ పరిశీలించుకుని వివరాలను సరిచూసుకోవాలని కమిషనర్ సూచించారు. తుది ఫోటో ఓటరు జాబితా పబ్లిష్ లో ఏ.ఈ.ఆర్.ఓ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదాని ఫౌండేషన్ వారి శిక్షణ తరగతులు

## మహిళలకు బయో గ్యాస్ తయారీ శిక్షణ



**ముత్తుకూరు జనవరి 22 (మేజర్ న్యూస్)** కృష్ణపట్నం గ్రామంలో ఆదాని ఫౌండేషన్ స్వయం సహాయక బృందం కృష్ణపట్నంలోని స్వయంసేవ సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రాజేష్ ఇంజన్ ఫౌండేషన్ హెచ్ఓడి, రమేష్ బాబు, అరుణ్, బయో రిసోర్స్ పర్సన్ సుబ్బారావు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరాముని శోభాయాత్ర..



## దారి పొడవున భక్తిశ్రద్ధలతో తీర్ధప్రసాదాలు పంపిణీ

## కాషాయ జెండాలతో కళకళలాడిన పట్టణం

**పొదలకూరు మేజర్ న్యూస్...** ఆధ్యాత్మిక పారవశ్యంలో పొదలకూరు పట్టణం ఓలలాడింది. రామ్ నగర్ గేట్ సెంటర్ నుంచి శ్రీనివాస లే అవుట్ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు భక్తజనమే. శోభాయాత్ర ఊరేగింపు కొనసాగిన రహదారి మొత్తం పండుగ కళతో శోభిల్లింది. శ్రీరామని శోభాయాత్ర వెంట సాగిన యువతీ, యువకులు, మహిళలు రామనామ స్మరణ చేస్తూ ముందుకు సాగారు. జై శ్రీరామ్ అంటూ జయజయధ్వానాలతో పరిసరాలను మార్మోగించారు. ప్రత్యేక అలంకరణలోనున్న శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలకు భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు.. శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ బృహత్తర ప్రక్రియను వీక్షించడానికి సోమవారం భక్తులు పోటీపడ్డారు. పలువురు భక్తులు శోభాయాత్ర తమ సెల్‌ఫోన్‌లో క్లిక్‌మనిపించారు. భక్తులకు మార్గం పొడవును తీర్ధప్రసాదాలను, మజ్జిక, ఆధ్యాత్మిక సంఘాలు, పలువురు వ్యక్తులు, ఆహార పదార్థాలు, తాగునీరు అందించారు. రామ సంకీర్తనల నడుమ గేట్ సెంటర్ నుంచి శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. అనంతరం అయోధ్యలోని బాల రాముని ప్రాణ ప్రతిష్టను ఆలయం వద్ద పెద్ద స్క్రీన్ లను ఏర్పాటు చేసి భక్తులువీక్షించారు .తర్వాత శ్రీ రాముని అక్షింతలతో వేద పండితులు ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పెంద్యాల రమణయ్య నాయుడు ,ఉప సర్పంచ్, వాకాటి. శ్రీనివాసులు రెడ్డి ,నిర్వాహకులు మన్నెం శ్యాం ప్రసాద్, చొప్ప వెంకటేశ్వర్లు, కోనం. బ్రహ్మయ్య, జ్యోతి. మాల్యాద్రి, వేణు, ఛత్రపతిమస్తాన్ బాబు, కృష్ణమనాయుడు, శ్రీనివాసులు నాయుడు, దాసినేని ప్రసాద్, మద్దిరెడ్డి రాకేష్ రెడ్డి, శేఖర్ నాయుడు. శ్రీనివాసులు గౌడ్, లక్కాకుల. ఆనంద్ రావు, గోపి, నేలపాటి. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. లు పాల్గొన్నారు.

# అన్ని సచివాలయాల్లో ఓటర్ లిస్ట్ జాబితా ఉంచాలి..

## తాసిల్దార్ నాగరాజు...



**సంగం. మేజర్ న్యూస్.** మండలంలోని అని సచివాలయాల్లో ఓటర్ లిస్టులో అందుబాటులో ఉంటాయని మండల తాసిల్దార్ నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ లిస్ట్ తుది జాభితాను విడుదల సోమవారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్ లిస్ట్ లను బి ఎల్ ఓ లకు అందించారు. అనంతరం కార్యాలయ నోటీస్ బోర్డు లో ఓటర్ లిస్ట్ ను ఏర్పాటు చేశారు. మండలంలోని అన్నీ సచివాలయాలలో ఓటర్ లిస్ట్ లు అందుబాటు లో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటును పరిశీలించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

# దేశమంతా ఆధ్యాత్మికం.. కొలువుతీరిన తరుణం

## -ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**మర్రిపాడు మేజర్ న్యూస్:** 500 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం దేశంలోని అందరూ కోరుకున్న విధంగా ఆధ్యాత్మికభావం వెల్లివిరిసేలా ఆయోధ్య రామయ్య కొలువుతీరి న తరుణం ప్రతి ఒక్కరికి ఆనందాన్ని కలిగిస్తోందని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని తమ స్వగ్రామమైన బ్రాహ్మణపల్లి రామాలయంలో సోమవారం ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డితో కలసి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతా ఆధ్యాత్మికత ఆనందంలో మునిగిపోయిందని, బాల రాముని ప్రాణప్రతిష్ట మహెూత్సవం అందరికి పండుగ దినమని అన్నారు. దేశ, విదేశాల్లలోని ఆలయాల్లో సోమవారం విశేష పూజ కార్యక్రమాలు



నిర్వహిస్తున్నారని, ప్రపంచం నలుమూలల్లోని రామ భక్తులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించనున్నారని, ఇది ఎంతో శుభదినమని పేర్కొన్నారు. దీంతోపాటుగా మండలంలోని ప్రతి రామాలయంలో ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సమేతంగా నివాసాల్లో దీపాలు వెలిగించి శ్రీరామ నామ స్మరణను తలుచుకున్నారు.

# రామనామ స్మరణతో మారుమోగిన క్షేత్రాలు..



**సంగం. మేజర్ న్యూస్.** అయోధ్య లో బాల రాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా రాముల వారి ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సంగం లో భక్తులు శోభా యాత్రలు నిర్వహించారు. అదేవిధంగా పలు ఆలయాల్లో భజనలు ,పూజలు వైభవంగా నిర్వహించారు. భక్తులు రాముల వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. రామ ప్రతిష్ట జరుగుతుండగా రామనామంతో క్షేత్రాలు పూలుపించాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకుని తీర్థ ప్రసాద స్వీకరించారు.

# అనధికార లే-అవుట్ల రిజిస్ట్రేషన్లు అడ్డుకోండి



## కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన తెదేపా నాయకులు...

**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలో అనధికారిక లే-అవుట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ను అడ్డుకోవాలంటూ జిల్లా కలెక్టర్ హరినారాయణ్ ను సోమవారం కలిసి పొదలకూరు తెదేపా నాయకులు వినతిపత్రం అందజేశారు. పొదలకూరు చుట్టుప్రక్కల సుమారు 377 ఎకరాల్లో 52 అనధికారిక లే-అవుట్లు వెలిసి వున్నాయన్నారు. వాటిలో చాలావరకు బినామీ పేర్లతో వున్నాయన్నారు. మరికొన్ని ప్రభుత్వ అధికారుల పేర్లతో కూడా వున్నాయన్నారు. ఇవన్నీ కూడా డిటిసిపీ, నుడా అనుమతులు లేనివే వున్నాయన్నారు. కన్వర్షన్ భూములను ప్లాట్లు గా మార్చి అమాయక ప్రజలకు అమ్ముతున్నారన్నారు. కనీస ప్రామాణికాలు విద్యుత్, సైడు కాలువలు, తాగునీరు లాంటి వసతులు కూడా ఏర్పాటు చేయకుండా ధనార్జనే ధ్యేయంగా రియల్టర్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ క్రమంలో పంచాయతీ కు కట్టాల్సిన పన్నులు, లాయల్టీ ఫీజులు కలిపి సుమారు రూ. 17 కోట్లు రావాల్సి వుందన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి అమాయక ప్రజలు మోసపోకుండా కాపాడాలి నివేదికలో కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున నాయుడు, మండలాధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, నాయకులు కోడూరు భాస్కర్ రెడ్డి, బి సుబ్బయ్య, డి సుబ్బానాయుడు, కె వెంకటేశ్వర్లు, ఎమ్ వెంకటేష్, ఎన్ సుందరరామి రెడ్డి, కె సురేష్, కె నారయ్య, జి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, VANGALA KUSUMA (Old Name) resident of D.No.1-3-108,5 th Cross Road, Nawabpet, Banglow Thota, Nellore,SPSR Nellore Dt.(A.P) do hereby change my name as
**BORRA LAXMI**
**W/o BORRA NAGIREDDY**
**(New Name)**

**CHANGE OF NAME**

I, BHARATH KUMAR JAIN FUTARMAL S/o FUTARMAL (Old Name) resident of D.No. 16-1-509,1 st Floor, Tipparaju Vari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as
**BHARATH KUMAR JAIN**
**S/o FUTARMAL (New Name)**

**CHANGE OF NAME**

I, MODMAL ASHOK KUMAR S/o MODMAL (Old Name) Bearing Passport No. **J5479197** resident of D.No. 4-92,Anamvari Street, Kapu Street, Nellore,SPSR Nellore Dt.(A.P) do hereby change my name as
**ASHOK KUMAR**
**S/o MODMAL (New Name)**

## 205 కి.మీ జాతీయ రహదారి విస్తరణకు గ్రీన్ సిగ్నల్

**-నాలుగు లేన్ల రహదారికి టెండర్ల ఆహ్వానం -**

**తిరుపతి ఎంపీ గురుమూర్తి పరిశ్రమకు ఒక్కొక్కటిగా ఫలితాలు**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి తన లోక్‌సభ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టాలన్న తపన సత్ఫలితాలు ఇస్తోంది. ఒక్కొక్కటిగా ఆయన ఆలోచనలకు కార్యరూపం వస్తోంది. తిరుపతి నగరంలో కొలువైన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఇటీవల ప్రతిష్టాత్మక నైటేట్ సంస్థ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అలాగే నిన్నటికి నిన్న 15 వేల కేంద్ర ప్రభుత్వ వర్కింగ్, రిటైర్డ్ కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా దశాబ్దాల కలగా మిగిలిన సీజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను తిరుపతికి మంజూరు చేయించిన ఘనత ఎంపీకి దక్కుతుంది. ఇదంతా గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతోనే సాధ్యమైందని ఎంపీ వెల్లడించారు. తాజాగా తిరుపతి నుంచి పుత్తూరు, తిరువళ్లూరు మీదుగా చెన్నై వెళ్లే జాతీయ రహదారి 250 కి.మీ, అలాగే తిరువళ్లూరు నుంచి ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల వరకూ ఒక ప్యాకేజీ కింద 43.950 కి.మీ చొప్పున నిడివితో రూ.756.82 కోట్లు, తమిళనాడు సరిహద్దు నుంచి పుత్తూరు వరకు 20.030 కి.మీ నిడివి కలిగిన రెండు లేన్ల రహదారిని నాలుగు లేన్ల రహదారిగా విస్తరించేందుకు, అలాగే మల్లవరం నుంచి రేణిగుంట వరకు 17.40 కిలోమీటర్ల నిడివిగల నాలుగు లేన్ల రహదారిని ఆరు లేన్ల జాతీయ రహదారిగా, మల్లవరం నుంచి ఆంధ్ర, తమిళనాడు సరిహద్దు వరకు మొత్తం 37.43 కిలోమీటర్ల నిడివి కలిగిన మార్గానికి 775.72 కోట్ల రూపాయలతో జాతీయ రహదారుల సంస్థ టెండర్లకు ఆహ్వానం పలికింది. వివరాలిలా ఉన్నాయి. గతంలో తిరుపతి పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారికి ఈ రహదారుల ప్రాధాన్యం గురించి తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి వివరించారు. తిరుమల శ్రీవారి దర్శనానికి ప్రతి నిత్యం తమిళనాడులోని తిరువళ్లూరు -పుత్తూరు రహదారి మార్గం గుండా సుమారు 20 వేల మంది భక్తులు ప్రయాణిస్తుంటారని, అలాగే తిరుపతి జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి, వ్యాపార నిమిత్తం చెన్నై నగరానికి పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటారనే విషయాల్ని మంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. రద్దీకి తగిన విధంగా రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రమాదాలు, అలాగే ట్రాఫిక్ స్తంభిస్తుంటుందని మంత్రికి వివరించారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ఈ రహదారిని విస్తరించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలత వ్యక్తం చేశారు.

అలాగే కాణిపాకం, తిరుపతి, శ్రీకాళహస్తిని అనుసంధానం చేస్తూ ప్రస్తుతం ఉన్న(టెంపుల్ కారిడార్) జాతీయ రహదారి 71 ప్రస్తుతం కాణిపాకం నుంచి మల్లవరం వరకు, నూతనంగా నిర్మిస్తున్నఆరు లేన్ల రహదారి రేణిగుంట నుంచి శ్రీకాళహస్తి వరకు ప్రస్తుతము ఉన్న రద్దీ దృష్ట్యా అవసరాలకు అనుగుణంగా ఉందని వివరించారు. కానీ మల్లవరం నుంచి రేణిగుంట వరకు ప్రస్తుతం ఉన్న నాలుగు లేన్ల రహదారి రద్దీ ఎక్కువగా ఉందని, దీనిని సత్వరమే ఆరు లేన్లగా విస్తరణ చేయడం ఎంతో ముఖ్యమని కేంద్ర మంత్రికి ఎంపీ వివరించారు. అనంతరం ఢిల్లీలో కేంద్ర మంత్రితో కలిసి ప్రతిపాదనలు అందజేసినట్టు ఎంపీ గురుమూర్తి వెల్లడించారు. ఈ రహదారుల విస్తరణకు టెండర్లు పిలవడంపై తిరుపతి ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖా మంత్రి నితిన్ గడ్కరీకి, సంబంధిత మంత్రిత్వ శాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు







**రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి ద్వారా నియోజకవర్గ ప్రజలకు తెలిపినందుకు కృతజ్ఞతలు**

**ఐకమత్యంతో వైసీపీ సత్తా చాటుదాం.**

**సూళ్లూరుపేట గడ్డ వైసిపి అడ్డా అని నిరూపిద్దాం.**

**అసమ్మతి నాయకులకు కిలివేటి, కామిరెడ్డి పిలుపు.**

**సూళ్లూరుపేట నియోజకవర్గం లో రెండుసార్లు ఆదరించిన నాయకులకు ప్రజలకు రుణపడి ఉంటా.**

**జగనన్న ఆశీస్సులతో మూడవసారి మీ ముందుకు వస్తున్న దీవించండి కోరిన కిలివేటి**

**అసమ్మతి నాయకులతో కలిసి పనిచేయుటకు మేము సిద్ధం.**

**మాకు ఎవరిపైన కోపం లేదు పార్టీ కోసం తలవంచి అందరినీ కలుపుకొని జగనన్న విజయం కోసం కృషి చేస్తాం కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి.**

**నియోజకవర్గంలో నాకు తెలిసి తెలియకుండా తప్పు చేసి ఉంటే క్షమించండి చేతులు జోడించి నాయకులను ప్రజలను కోరిన ఎమ్మెల్యే కిలివేటి**

**తిరుపతి జిల్లానాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం సులూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరు ప్రకటించడంతో సూళ్లూరుపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మరియు కార్యకర్తలకు మరియు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరములుగా సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు శ్రమిస్తున్నానని, నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలను కాపాడడంలో తన వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే తనను క్షమించాలని రెండు చేతులు జోడించి నాయకులను ప్రజలను ఆయన కోరారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని అసమత్తి నాయకులకు తన వల్ల ఏమైనా ఇబ్బందులు కలిగుంటే క్షమించాలి అంటూ తెలిపిన ఎమ్మెల్యే కిలివేటి వైఎస్ఆర్సిపి నాయకులు అందరూ ఒక కుటుంబం అని రాబోయే ఎన్నికల్లో అందరిని కలుపుకొని సూళ్లూరుపేట నియోజకవర్గంలో విజయం సాధిస్తామని కిలివేటి సంజీవయ్య ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీలో అసమతి నాయకులు అంటూ ఎవరూ లేరని అందరం జగన్మోహన్ రెడ్డి అభిమానుల మేనని కనుక రాబోయే ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా కృషి చేసి మరొక మారు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ అభ్యర్థిగా టికెట్ సాధించిన కిలివేటి సంజీవయ్య నాయకులు అందరిని కలుపుకొని విజయ పదంలో నడవాలని కోరారు. ఈ సందర్భంగా కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ జగన్మోహన్ రెడ్డి అని సంజీవయ్యది కాదని సంజీవయ్య అందులో ఒక ఎమ్మెల్యే అభ్యర్థి మాత్రమేనని ఆయన తెలిపారు. రాష్ట్రములో జగనన్న విజయం కోసం ప్రతి నాయకుడు పనిచేయాలని ఆయన కోరారు. వైసిపి పార్టీ కోసం తలవంచి క్షమాపణ కోరి అందరితో కలిసి పనిచేయుటకు పార్టీ కోసం ఎంతటికైనా దిగజారి అందరితో మమేకమై ముందుకు వెళతామని ఆయన తెలిపారు. మాకు ఎవరిపైన కోపద్వేషాలు లేవని ఇప్పటివరకు మీరు తిట్టిన తిట్టులు మాకు దీవెనలని మేము ఎవరిని తిట్టమని అందరితో రేపటినుండి మా ప్రయాణం కొనసాగుతుందని ఆయన తెలిపారు. అసమ్మతి నాయకులను కూడా కలిసి రావాలని రెండు చేతులతో దండం పెడుతూ కోరారు. తనమీద గొడవ పడిన రాకేష్ రెడ్డి కూడా వైఎస్ఆర్సిపి కుటుంబీకుడే నని, నా మీద వారికి కోపం ఉండొచ్చేమో గాని వారి మీద నాకేమీ కోపం లేదని కనుక అందరం కలిసి సంజీవయ్య విజయం కోసం కృషి చేద్దామని కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి . నాయుడుపేట మండల కన్వీనర్ తంబి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి. నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక. నాయుడుపేట ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి. ఓజిలి మండల అధ్యక్షుడు హరి రెడ్డి. వైసిపి నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి. శ్రీశ్రీశ్రీ గ్రామదేవత పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య. ప్రభుత్వ ఆస్పత్రి డైరెక్టర్ చేవూరు జంగయ్య. వైసిపి నాయకులు బైన మల్లికార్జున్ రెడ్డి. తోట చంద్ర రెడ్డి. ప్రముఖ కాంట్రాక్టర్ అన్నమేటి చంద్రారెడ్డి. కౌన్సిలర్ షేక్ షబ్బీర్. మున్సిపల్ కౌన్సిలర్ ధారా రవి. మున్సిపల్ కౌన్సిలర్ పాపా రెడ్డి చంద్రారెడ్డి. మున్సిపల్ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు. కౌన్సిలర్ సరిత. కౌన్సిలర్ అశోక్. మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ షేక్ జరీనా. మహిళ రాష్ట్ర కార్యదర్శి రత్నశ్రీ. వైసిపి నాయకులు పేర్నాటి రాహుల్. వైసిపి నాయకులు దక్కిలి కృష్ణ. నాయుడుపేట ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కటకం జయరామయ్య. వైసిపి కార్యకర్త కింగ్స్ వే జిలాని. మోహన్ సాదు. మహేష్ రెడ్డి. షేక్ రహంతుల్లా. సయ్యద్ ఇస్మాయిల్.

# మేనకూరులో వైఎస్సార్ స్మృతి వనం

## ప్రారంభోత్సవానికి మంత్రి పెద్దిరెడ్డిని ఆహ్వానించిన కట్ట సుధాకర్ రెడ్డి

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి ఆహ్వానించారు. సోమవారం తిరుపతిలోని మంత్రి నివాసంలో కట్టా సుధాకర్ రెడ్డి సోదరులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి స్మృతి వనం ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. ఫిబ్రవరి



4వ తేదీన వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి తాను విచ్చేస్తున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి తెలిపారని కట్టా సుధాకర్ రెడ్డి అన్నారు. వారి వెంట వైసిపి నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ కట్టా కమలాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నల్లు కస్తూరయ్య, కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ షేక్ రఫీ తదితరులు ఉన్నారు.

సూర్య

మంగళవారం 23 జనవరి 2024

## అంగన్‌వాడీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరు డివిజన్‌పరిధిలోని వివిద ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీల ఖాళీపోస్టుల భర్తీకిగాను దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆర్డీవో కె.మధులత ఆధ్వర్యంలో ఆత్మకూరు,అనంతసాగరం, రాపూరు, ఉదయగిరి ప్రాజెక్టులకు సంబంధించి మూడు అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు 19మంది అభ్యర్థులు దరఖాస్తులు చేయగా హాజరైనవారిని ఇంటర్వ్యూ చేశారు. 14అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు 38మంది దరఖాస్తులు చేయగా హాజరైనవారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌డైరెక్టర్ బి.హేనాసుజన్ ఈ కార్యక్రమంలో పాల్గొని అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఆత్మకూరు ప్రాజెక్టుపరిధిలోని ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఒక కార్యకర్త పోస్టుకు ఇద్దరు అభ్యర్థులు , సంగం మండలం వీర్లగుడిపాడు, చేజర్ల మండలం నెర్నూరు, చేజర్లకండ్రిక, ఆత్మకూరు మండలం కరటంపాడు మెయిన్, నువ్వురుపాడు ఎస్‌సికాలనీ, సంగం మండలం జెండాదిబ్బ ఎస్‌టి, జంగాలదొరువు, చేజర్ల మండలం చేజర్ల-1 అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకుల పోస్టులు ఖాళీలుండగా గత నెల19వతేదీలోగా దరఖాస్తులు చేసుకునేలా నోటిఫికేషన్ జారీచేయగా 18మందిఅభ్యర్థులు దరఖాస్తులు చేశారన్నారు. వారికి ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 2గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించారని స్తానిక సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అనంతసాగరం ఐసిడిఎస్ సిడిపివో ఎం.పద్మావతి, ఇతర ప్రాజెక్టుల సిడిపివోలు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఇ'పంట నమోదు సమీక్షాసమావేశం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని వ్యవసాయమార్కెట్‌కమిటీ కార్యాలయ ఆవరణలో సోమవారం ఇ'క్రాప్ నమోదు గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆత్మకూరు సబ్‌డివిజన్‌పరిధిలోని ఆత్మకూరు,అనంతసాగరం, ఏఎస్‌పేట మండలాలలకు చెందిన వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, గ్రామవ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవనసహాయకులకు ఇపంట నమోదు గురించి వివరించడంతోపాటు నమోదుజరుగుతున్న పరిస్థితిని స్థానిక వ్యవసాయసహాయసంచాలకులు వి.దేవసానమ్మ ఆధ్వర్యంలో సమీక్షించారు. జనవరినెలలోగా ఇపంట నమోదు, ఇకెవైసి పూర్తికావాలని, అందుకు అనుగుణంగా అందరూ విధులు నిర్వహించాలని అధికారులు సూచించారు. అన్ని రైతుభరోసాకేంద్రాల్లో ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయాధికారిణి పి.సత్యవాణి సూచించారు. ఈసమావేశంలో డిపి ఏడిఏ నర్సోజి, ఆత్మకూరు ఏడిఏ దేవసేనమ్మ, విఏవో కార్యాలయ వ్యవసాయాధికారి మంజుల, ఆత్మకూరు మండల వ్యవపాయాధికారి కిషోర్‌బాబు, ఏఎస్‌పేట, అనంతసాగరం మండల వ్యవసాయాధికారులు టి.రజని, శ్రీధర్‌రెడ్డి, ఏయివోలు, విఏఏలు, విహెచ్‌ఏలు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో కొనసాగుతున్న అంగన్‌వాడీల ఉద్యమం





## -అక్రమఅరెస్టులకు నిరసనగా ధర్నా

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం కక్షసాధింపు విడనాడాలని, న్యాయమైన కోర్కెలను ఆమోదించి సమ్మె విరమింపజేయాలని యూనియన్ నాయకులు, సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఓవైపు ప్రభుత్వం అంగన్‌వాడీలను భయాందోళనకు గురిచేస్తూ బెదిరిస్తున్నా తాము వెరవబోమని, కోర్కెలు ఆమోదించేంతవరకు సమ్మె విరమించబోమంటూ అంగన్‌వాడీలు తమ ఉద్యమాన్ని రోజుకొక నిరసన కార్యక్రమం నిర్వహిస్తూ తీవ్రతరం చేస్తున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీనుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె సోమవారానికి 42వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఆదివారాలు, సంక్రాంతి పండుగలు సైతం పట్టించుకొనకుండా వారు శిబిరంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ప్రతిరోజూ ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదివారం అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పలువురు రాష్ట్రకమిటీ పిలుపుమేరకు విజయవాడకు తరలివెళ్ళారు. విజయవాడలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు సుబ్బరావమ్మ తదితరులు ఆమరణ దీక్ష చేస్తుండగా ఆరోగ్యం క్షీణించిందంటూ ఆమెను హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు దౌర్జన్యంగా ఆమెను తరలించడం, నెల్లూరు తదితరచోట్ల అంగన్‌వాడీ,సిఐటియు నాయకులను బలవంతంగా లాక్కెళ్ళి అరెస్టులు చేయడం, లాఠీచార్జితో పలువురు నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు గాయపడి హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతుండడంతో అందుకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఛలో విజయవాడకు పిలుపునివ్వగా సోమవారం వందలాదిమంది అంగన్‌వాడీలు తరలివెళ్ళారు. కాగా విజయవాడలో అంగన్‌వాడీలను, వారి నాయకులను అక్రమంగా, దౌర్జన్యంగా అరెస్ట్‌చేయడంతో అందుకు నిరసనగా ఆత్మకూరులోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సోమవారం వివిద ప్రజాసంఘాలతో కలిసి ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇప్పటకైనా ప్రభుత్వం న్యాయమైన తమ కోర్కెలను ఆమోదించి సమ్మె విరమింపజేయాలని, కక్షసాధింపు విడనాడాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్సర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు, సిపిఎం నాయకులు జి.శివప్రసాద్,ఆత్మకూరు నాగయ్య, కె.డేవిడ్‌రాజు, జి.లక్ష్మిపతి, ఎం.నాగేంద్ర, రైతుసంఘ ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, ఇతర ప్రజాసంఘాల నాయకులు తదితరులు ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సమస్యలు పరిష్కరించకుండా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఎస్మాచట్టం ప్రయోగించడం, షోకాజ్‌నోటీసులు జారీచేయడం, ఉద్యోగాలను ఊడబెరుకుతామని హెచ్చరికలు చేయడం తదితర విదాలుగా ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని తదితర డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం,సిఐటియు,ప్రజానాట్యమండలి నాయకులు షేక్ సంధాని, గద్దర్‌బాబు, ఆళ్ళ హజరత్తయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్.విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌సేట, సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవస్థలమయంగా ఉమ్మడిరాష్ట్ర రాజధాని మార్గం





## -రోడ్డుపై ప్రయాణమంటే హడల్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నుండి వింజమూరుకు వెళ్ళే రహదారి అడుగడుగునా గుంటలమయమై మరింత అధ్వాన్నంగా మారి వాహనకారులకు, ప్రయాణీకులకు నరకం చూపుతోంది. ఈరోడ్డుపై ప్రయాణమంటే జనాలు హడలిపోతున్నారు. ఒళ్ళు హూనమవుతుందని వాపోతున్నారు.ఆత్మకూరు నుండి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని, నేటి తెలంగాణా రాజధాని నగరం హైదరాబాదుకు ఇదే రహదారి కాగా నిత్యం వింజమూరు,కావలిలకు నడిచే స్థానిక బస్సులు, లారీలు, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలు వందలాదిగా నడుస్తుండగా హైదరాబాదుకు లక్జరి, సూపర్‌లక్జరి బస్సులు దాదాపు 10 నడుస్తున్నాయి. ప్రముఖయాత్రాస్థలమైన శ్రీ హజరత్ ఖాజానాయబెరసూల్ దర్గా ఉన్న అనుమసముద్రంపేట(రహమతాబాదు)కు హైదరాబాదునుండి ఆ రాష్ట్రం నుండే కాకుండా మహారాష్ట్ర తదితర ప్రాంతాలనుండి వేలాదిగా భక్తులు ఇదే రహదారిమీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం వింజమూరు, కావలి, కనిగిరి, పామూరు తదితర ప్రాంతాలకు జనాలు వందలాదిగా ప్రయాణిస్తుంటారు. అలాంటి రహదారి అత్యంత అధ్వాన్నంగా ఉంది. ఏళ్ల తరబడి ఈరోడ్డు దుస్థితి ఇలాగే అధ్వాన్నంగా ఉండగా పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అత్యంత ఇబ్బందికరంగా, అసౌకర్యంగా ఉన్న ఈరోడ్డుపై ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రయాణాలు చేస్తున్నా ఎవరూ స్పందించకపోవడం గమనార్హం. ఇంతటి దుస్థితిలో ఉన్న రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలన్న ఆలోచనే పాలకులకు లేకపోవడం విచిత్రంగా, విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. నిత్యం ఈమార్గాన వెళ్ళేవారు పడుతున్న అవస్థలు చూస్తుంటే ఇంత దారుణమా అన్పిస్తోంది. వాహనకారులు ఈరోడ్డుపై ప్రయాణం వలన వాహనాలు దెబ్బతింటున్నాయని, ఆయిల్ అధికంగా వినియోగించాల్సి ఉందని, వ్యయం, ప్రయాస పెరుగుతున్నాయని, ప్రయాణసమయం కూడా అధికమవుతుంటుందని చెబుతున్నారు. ఇన్ని అవస్థల రహదారి గురించి ఇప్పటికైనా పాలకులు కానీ, అధికారులుకానీ స్పందించాలని, పట్టించుకోవాలని, కనీస మరమ్మత్తులకైనా చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

## బడిలో భక్తి పారవశ్యం...

## విద్యార్థులు జపించిన రామ మంత్రం

## అమరావతిలో అయోధ్య

## బాలరామునికి ప్రత్యేక పూజలు.



**పొదలకూరుమేజర్ న్యూస్...** జగదభిరాముడు అయోధ్యలో కొలువుదీరిన దివ్యముహూర్తాన పట్టణంలోని అమరావతి స్కూల్ లో విద్యార్థుల రామ నామ స్మరణలతో పాఠశాల ఆవరణం మార్మోగింది. పాఠశాలలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జైశ్రీరామ్ నామాన్ని రంగుల ముగ్గుతో వేసి , శ్రీరాముని చిత్రపటం ముందు దీపం వెలిగించి,పూజలు జరిపి తన్మయత్వానికి గురయ్యారు. మధ్యాహ్నం 12.20 నుంచి ఒంటి గంట మధ్య అభిజిత్ లగ్నంలో ప్రాణప్రతిష్ఠ వేడుకను జరిగిన వేడుకను వీక్షించి, రామునికి పుష్పాలు, నైవేద్యం సమర్పించారు. అనంతరం శ్రీరాముడికి ప్రధాని హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.సురేష్ మాట్లాడుతూ విల్లు, బాణం ధరించి, బంగారు ఆభరణాలతో అద్భుతంగా అలంకరించిన బాలరాముడిని చూసి భక్తకోటి పులకరించిందన్నారు. రామభక్తులు వందల ఏళ్లుగా ఎదురుచూసిన అపురూప క్షణాలు అయోధ్యలో ఆవిష్కృతమయ్యాన్నారు.విద్యార్థులు రామునిలోని క్రమశిక్షణను అలవరించుకొని , మంచి వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొ

## బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేసిన కాకర్ల



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలోని బొమ్మల చెరువు గ్రామస్తులకు అలాగే కలిగిరి మండల వాసికి అనారోగ్యంతో బాధపడుతుండగా స్థానిక కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు బొమ్మరాజు చెరువు గ్రామానికి సంబంధించిన బీసీ కాలనీ వాసి ఉప్పు సామ్రాజ్యం ఆర్థిక సమస్యతో బాధపడుతుండగా విషయాన్ని తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ వెంటనే స్పందించి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు అదే గ్రామానికి చెందిన చల్లా చరిత్ర అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా ఆమె కుటుంబ సభ్యులు సురేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు అలాగే కలిగిరి మండలం కృష్ణారెడ్డి పాలెం గ్రామానికి చెందిన గాడి సునీత పాముకాటు గురైన విషయాన్ని గాడి మధుసూదన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు విషయాన్ని తెలుసుకుని ఆయన వెంటనే స్పందించి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సహాయం పట్ల ఆయా కుటుంబాల సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు ఉన్నారు

# బయోగ్యాస్ తయారీపై శిక్షణ



**గూడూరు, మేజర్‌న్యూస్** అదాని ఫౌండేషన్ మరియు బయాఫ్ కంపెనీ ఆద్వర్యంలో కృష్ణపట్నం గ్రామంలో స్వయం సహాయక బృందం (%హాం+%) మహిళలకు బయో గ్యాస్ తయారీపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో బయాఫ్ సంస్థ ప్రతినిధి తిరుపతి బయోగ్యాస్ తయారీ వినియోగం, లాభాలపై పొదుపు మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమం లో అదానీ ఫౌండేషన్ అధికారి రాజేష్ రంజన్ మరియు రమేష్ బాబు, అరుణ్, బయోఫ్ రిసోర్స్ పర్సన్ సుబ్బారావు పాల్గొన్నారు .

## గిరిజన క్రీడాకారిణి సంగీత కు అభినందన సభ



**మేజర్ న్యూస్ కలిగిరి.** విద్యార్థులు సంగీతను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని కలిగిరి మండలం మండల విద్యాశాఖ అధికారి సురేష్ పేర్కొన్నారు.కలిగిరి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో గిరిజన బాలిక చలంచర్ల సంగీత 9వ తరగతి విద్యనభ్యసిస్తూ ఇంటర్నేషనల్ టోర్నమెంట్ లో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో ద్వితీయ స్థానం సంపాదించిన విద్యార్థికియా నాది సంఘాల మహాకూటమి ఆధ్వర్యంలో సోమవారం అభినంద సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి మాట్లాడుతూ గిరిజనుల ఆణిముత్యం గిరిజన క్రీడాకారిణి చలంచర్ల సంగీతను బాలబాలికలు స్ఫూర్తిగా తీసుకొని విద్యతోపాటు క్రీడల్లో రాణించి పాఠశాలకు మరియు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు విద్యార్థి సంగీత క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించిన వారికి జన్మ స్థలానికి దేశానికి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకో రావాలని విద్యార్థికి అభినందనలు తెలియజేశారుమరో అతిథి లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న గిరిజన బాలిక సంగీత ఆట పోటీలలో అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనడం అంటే గ్రామీణ విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య విద్యార్థి సంగీతకు క్రీడలకు సంబంధించిన కిట్లు అందజేశారుప్రధానోపాధ్యాయులు ఎం భీమేశ్వరరావు పి ఈ టి . జి మురళి యానాది సంఘాలమహాకూటమి రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ జయలక్ష్మి ఎం పి టి సి సభ్యురాలు భవాని కూటమి సభ్యురాలు తుమ్మల అనురాధ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సంగీతను సత్కరించారు

# రామ నామంతో పులకెత్తిపోయిన పల్లెలు





**వింజమూరు మేజర్ న్యూస్** ఎంతోకాలంగా ఎదురుచూసిన భారతీయుల కల సోమవారానికి తీరినది అయోధ్యలో రామ మందిర నిర్మాణం వందల సంవత్సరాలుగా నిలిచిపోయి ఉండగా ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చొరవతో అత్యంత వైభవంగా బాల రాముని ఆలయం రూపుదిద్దుకుంది ఆలయ ప్రారంభంతోపాటు బాల రాముని విగ్రహానికి ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వింజమూరు మండలంలో అన్ని గ్రామాలలోని రామాలయాలలో శ్రీరామ నామ సంస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి అయోధ్య నుండి వచ్చిన అక్షింతలతో మొదటగా శ్రీరామచంద్రుని ఆలయంలో ఉంచి తదుపరి ప్రతి ఆ గ్రామంలోని ప్రతి ఇంటికి ఈ అక్షింతలను అందజేశారు ఈ అక్షంతలతో ఉదయాన్నే భక్తులందరూ కూడా తమ ఇంటిని శుభ్రం చేసుకుని దేవతామూర్తుల చిత్రపటాలను శుభ్రం చేసి గంధము కుంకుమలతో అలంకరించి శ్రీరామచంద్రునికి ఇష్టమైన చామంతి గులాబీలతో అలంకరించి శోభాయమానంగా చేశారు అదేవిధంగా ఇంటిలో పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకుని అక్షింతలను నెత్తిపై చల్లుకొని ఆ స్వామి వారికి సంకల్పాన్ని చెప్పుకున్నారు తదుపరి భక్తులందరూ ఆలయాలకు వెళ్లి ఆలయంలో ఏర్పాటు చేసిన టెలివిజన్ల ద్వారా అయోధ్యలో జరుగుతున్న ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్ష వీక్షణం ద్వారా తిలకించారు ఆ తంతు జరుగుతున్నంతవరకు భక్తులు మైమరచి రాముడే ఇక్కడికి వచ్చాడా అన్నంత భక్తితో పరవశంగా ఉన్నారు చిన్నారులు సైతం జైశ్రీరామ్ జైశ్రీరామ్ శ్రీరామ జయ జయ రామ అంటూ భక్తి పారవశ్యంతో మైమరిచిపోయారు ఆలయాలలో స్వామివారికి పానకము వడపప్పు నైవేద్యంగా చెల్లించి కొబ్బరికాయలు కొట్టి అర్చకులచే ఆశీర్వాదాలు పొందారు ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల్లో చెందిన కార్యక్రమ నిర్వాహకులు భక్తులు ఉన్నారు

# మేరుగకు నాయకులు సంఘీభావం

**గూడూరు, మేజర్‌న్యూస్** నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన మేరుగ మురళీధర్‌కు నాయకులు సంఘీభావం ప్రకటిస్తున్నారు. ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన మురళీధర్ నియోజకవర్గంలోని నాయకులను కలసి తనకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నారు. ఇప్పటికే గూడూరు, రూరల్ మండల పరిధిలోని నాయకలతోపాటు నియోజకవర్గంలోని పలువురు సీనియర్ నాయకులను కలసిన మేరుగ సోమవారం చిల్లకూరు మండలంలోని నాయకులను కలిశారు. మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డితో కలసి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు వేమారెడ్డి కుమారస్వామిరెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్ చేవూరు నాగరాజు. చింతవరం మాజి సర్పంచ్ బుర్లా విష్ణువర్దన్‌రెడ్డి, సీనియర్ నాయకులు మారంరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, దువ్వూరు కిరణ్‌కుమార్‌రెడ్డిలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మేరుగ మురళీధర్ నాయకులను సత్కరించారు. తమ సంపూర్ణ సహాయ సహకారాలు



అందిస్తామని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని నాయకులు పేర్కొనడం విశేషం.

# ఉద్యమ వీరుడు విగ్రహ ప్రతిష్ట శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సానుక డిఎస్పి కార్యాలయం ఎదురుగా సోమవారం ఉద్యమకారుడు పేదల కొరకు ఎన్నో పోరాటాలు నిరాహార దీక్షలు చేసిన యోధుడు వంగవీటి మోహనరంగా విగ్రహ ప్రతిష్ట భూమి పూజకు సోమవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అభిమాను అభిమానులు విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ పేద బడుగు, బలహీన, వర్గాల ప్రజల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా పేద ప్రజలకు చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఆ మహనీయుడు కాలం చేసి మూడు దశాబ్దాల పైన అయినప్పటికీ నేటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వంగవీటి మోహన రంగా అని అన్నారు. అంతటి గొప్ప నేత విగ్రహ భూమి పూజ లో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగా అభిమానులు విగ్రహ నిర్వాహకులు పాల్గొన్నారు.

## విక్రమ సింహపురి యూనివర్సిటీ నుంచి ఎన్.యస్.యస్ అడ్వెంచర్ క్యాంపు కి కృష్ణ వంశీ ఎంపిక.



**కావలి మేజర్ న్యూస్:** కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల లో చదువుతున్న ఎమ్.కృష్ణ వంశీ ఎన్.ఎస్.ఎస్ అడ్వెంచర్ క్యాంపు కి ఎంపిక కావడం తో కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. జనవరి 25వ తేది నుండి ఫిబ్రవరి 3వ వరకు హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాల లో ఈ ఎన్.యస్.యస్ అడ్వెంచర్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్ మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ ద్వారా చేపడుతున్నామని విద్యార్థులు కూడా ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దాని ప్రభావంతో కళాశాల విద్యార్థి యూనివర్సిటీ స్థాయిలో ఎంపికైన పదిమందిలో ఒకరు ఎంపిక కావడం గర్వకారణమని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పీ.వి.రావు మాట్లాడుతూ, కళాశాల విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురికాకుండా సామాజిక సేవతో పాటు మానసికంగా ఉల్లాసపరచడానికి ఆటల్లో కూడా విద్యార్థులని ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్, కళాశాల ప్రిన్సిపాల్స్ పీవీ. రావు మరియు .రవికాంత్ , ఎన్. యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి.సాయి తేజ మరియు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పుష్పగుచ్ఛంతో వంశీకృష్ణని అభినందించడం జరిగింది.

## అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన



**కావలి మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 42వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కోటి సంతకాలతో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్త పిలుపునివ్వగా పోలీసులు ఎక్కడకక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడం మార్గమధ్యలో బస్సులను ఆపివేయడం రైల్వే స్టేషన్ లో ఆపివేయడం ఇలా ఇబ్బందులకు గురిచేయడాన్ని పోలీసుల తీరుపై ప్రభుత్వ పరిపాలన పై నిరసిస్తూ ఈరోజు అంగనవాడి వర్కర్లు హెల్పర్లు ఉదయగిరి కూడలిలో ఉన్న అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సీఐటీయూ నాయకులు అంగన్వాడీ నాయకులు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనపై పోలీసుల తీరును తప్పుపడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మాట తప్పను మడమ తిప్పను అక్కా చెల్లెళ్లు పాలన అని ముద్దుల మీద ముద్దులు పెట్టి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ఒక ఒక్కసారి అవకాశం ఇచ్చిన తరువాత రాక్షస పాలన తలపిస్తుందని మహిళలు వీధులెక్కి 42 రోజులుగా పోరాడుతుంటే న్యాయమైన కోరికలను పరిష్కరించకపోగా రకరకాల నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు, యస్మాలు ప్రయోగించి బెదిరింపులకు గురి చేస్తూ అంగనవాడి ఉద్యమాన్ని ఆపాలని , ఈ ప్రభుత్వం చూస్తున్నదని ఇలాంటి బెదిరింపులు అదిరింపులు కు పోరాటాలు ఆగవని ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకున్న చరిత్ర ప్రజలకు ఉందని ఈ ప్రభుత్వం చరిత్రను ఒకసారి పరిశీలించాలని, ఇలాంటి నిర్బంధాలు మొండిగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాన్ని చూసి ప్రజలు కార్మికులు విస్తుపోతున్నారని ఇది రాక్షస ప్రభుత్వంలాగా కనపడుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం నిర్బంధాలను ఆపి అంగన్వాడీ న్యాయమైన డిమాండ్లు అన్నిటిని పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పరిష్కరించే అంతవరకు పోరాటం కొనసాగుతుందని పరిష్కరించకపోతే ఈ ప్రభుత్వం ఇంటికి పోక తప్పదని హెచ్చరించారు.

## అఖండ దీపాలతో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం .



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అయోధ్య బాల రాముడు విగ్రహ ప్రతిష్ట లో భాగంగా అఖండ దీపాలు రామనామ స్మరణతో వెలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి అర్వభూమి శ్రీనివాసుల రెడ్డి , ప్రధాన అర్చకుడు రఘురాం శర్మ, ధర్మకర్తలు చైర్మన్ రత్నం జయరాం, గూడెం శెట్టి దొరబాబు,మల్లు రామ్మోహన్ రెడ్డి, మాలేపాటి పద్మజ, భారతి, భక్తులు పాల్గొన్నారు.

## రంగా విగ్రహ ప్రతిష్ట శంకుస్థాపనలో పాల్గొన్న కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బడుగు, బలహీన, వర్గాల ఆశాజ్యోతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక ధ్రువ తారగా ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహ ప్రతిష్ట శంకుస్థాపనకు సోమవారం కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త కాబోయే కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద బడుగు బలహీనత వర్గాల అభ్యున్నతికి వంగవీటి మోహన రంగా చేసిన త్యాగాలు, పోరాటాలు, ఆయన చేసిన సేవలు పేద ప్రజల పట్ల ఆయనకున్న ఆత్మ అభిమానం ఈరోజు వరకు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయినది. అంటే అతిశయోక్తి కాదు ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ మొత్తం కూడా వంగవీటి మోహన రంగా అనే వ్యక్తి మనిషి తెలియపోయినప్పటికీ ఆయన ఆశయాలు ఆయన చేసిన సేవా కార్యక్రమాలు కార్యక్రమాలు ఈరోజు ప్రజల్లో స్థిరంగా ఉన్నాయని ఆయన విగ్రహ ప్రతిష్ట చేయడం శుభపరిణామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాది ఏఎంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాశాలలో పెంచిన ఫీజులను తగ్గించాలని వినత పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు.



**కావలి మేజర్ న్యూస్:** డిగ్రీ కళాశాలలో పెంచిన స్పెషల్ ఫీజులను వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా ఓ ఎస్ అనే యాప్ ద్వారా ఫీజు కట్టించుకోవడం నిషేధించాలని ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులు నరేంద్ర శ్రీహర్ష సోమవారం స్పందన కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందించారు వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయి ఐదవ సంవత్సరం చివరి మాసంలో ఉంటున్నారు అయితే విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల రూపాయల విద్య వసతిదీవెన, విద్యా దీవెన బకాయిలు అయిపోయి ఉన్నాయని అలాగే డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు వసతి దీవెన ,రెండు పైగా వాయిదాల పద్ధతిలో ఇంకా బకాయిలో ఉన్నాయని వారు తెలిపారు. ప్రైవేటు డిగ్రీ కళాశాలకు కనీసం ఎటువంటి ఫీజు రెగ్యులేషన్ లేదా సర్కులర్ అనేది లేవని కొన్ని ప్రైవేట్ కళాశాలలో తమ ఇష్టానుసారంగా విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలపై స్పెషల్ ఫీజు జతచేసి విద్యార్థులచే కట్టించుకునే కాలేజీలపైన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. లేకపోతే పెద్ద ఎత్తున కావలి ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ అధ్యక్షులు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. కావలి పట్టణ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు మావిన్, వై. ఉదయ్ కుమార్, జయంత్ కుమార్, వర్షిత్, లోకేష్, భాను తదితరులు పాల్గొన్నారు